రాగం: జంఝూటి

తాళం: ఆది

అంత సిగ్గుపడక నీవానతీయవయ్యా నీ
యంతరంగమేల దాచ నానతీయవయ్యా

1. కడుసరసుడవట ఘనుడ నీమోమందు
నడరిన కళలెల్ల నానతీవయ్యా
వొడికమై నీమోవినున్న కెంపు లవి యెన్ని
అడియాలముగ నాకు నానతీవయ్యా

2. యెసగి శ్రీవేంకటేశ యిట్టే కౌగిటిలోన
అసురుసురులేల వచ్చె నానతీవయ్యా
ముసిముసినగవుతో మునిగి నాకొనగోరి
కసమిచ్చి యేల లోగే నానతీవ